# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 4 | మే | 2026 | పేజీలు: 9


## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మీకోసం


నిర్వహిస్తాం

కృష్ణాజిల్లా కలెక్టర్

డీకే బాలాజీ



4 లో



8 లో

జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న పనులు

మంజూరైన 197 పనుల్లో 88 పనులు ప్రారంభం

త్వరలో మరికొన్ని పనులకు శ్రీకారం

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నిరంతర పర్యవేక్షణలో కార్యక్రమం అమలు

శాస్త్రీయ దృక్పథంతో పదేళ్ల డేటా ఆధారంగా కార్యాచరణ

# వడివడిగా జలధార..

# ఒడిసిపట్టు జీవధార

-విజయవాడ, మనంబ్యూరో

పి.మీరాహుస్సేన్ ఖాన్



8 లో

## స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## నేడు ఎ.కొండూరు, తిరువూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం, విస్సన్నపేటలో ప్రత్యేక గ్రీవెన్స్

## రాష్ట్రాన్ని విద్యా రంగంలో నూతన చరిత్ర వైపు నడిపిస్తున్న మంత్రి నారా లోకేష్

ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ

7 లో





# పేదలపై ఉక్కుపాదం

**అధికార వర్గాలపై మౌనం..!**

**ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో 'ఎంచుకుని చర్యలు'**

**జీవనాధారమే కోల్పోయిన వ్యాపారులు**

**పోలీసు, మున్సిపాలిటీ అధికారుల ద్వంద్వ వైఖరి?**

ఇబ్రహీంపట్నం, మే 03, (మనం న్యూస్): కొండపల్లి మున్సిపాలిటీ పరిధి లోని ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నందు చోటుచేసుకున్న తాజా పరిణామాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ట్రాఫిక్ సమస్యల పేరుతో పుట్పాత్లపై జీవనోపాధి సాగిస్తున్న చిరుగాయపారులపై పోలీసులు, మున్సిపాలిటీ అధికారులు అకస్మాత్తుగా ఉక్కుపాదం మోపి నిర్దాక్షిణ్యంగా తొలగించడం ఒకవైపు జరుగుతుండగా, అదే ప్రాంతంలో అధికార వర్గాలకు చెందిన ఆక్రమణలపై మాత్రం అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది.

## పేదలపై దాడి – జీవనాధారమే కోల్పోయిన వ్యాపారులు

ఏళ్ల తరబడి రింగ్ సెంటర్ పరిసరాల్లో పుట్పాత్లపై చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్న చిరువ్యాపారులపై ఒక్కసారిగా చర్యలు తీసుకున్నారు. ముందస్తు హెచ్చరికలు లేకుండా, ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా వారి దుకాణాలను జె సి బి లతో తొలగించడం వల్ల పలువురు రోడ్డున పడ్డారు. రోజుకి వచ్చేది రోజుకే సరిపడేది ఇప్పుడు అది కూడా లేదు అంటూ బాధితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## పోలీసు, మున్సిపాలిటీ అధికారుల ద్వంద్వ వైఖరి?

అయితే ఇదే సమయంలో, రింగ్ సెంటర్ సమీపంలోని ఆర్టీసీ డిపో వద్ద రోడ్డుపక్కనే ఫుట్పాత్పై కంటైనర్ ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్వహిస్తున్నా, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఇంకా, పవిత్ర సంగమానికి వెళ్లే రహదారిపై అధికార పార్టీకి చెందిన మున్సిపాలిటీ కౌన్సిలర్కు సంబంధించిన ఫుడ్ మామ కూడా రోడ్డు పక్కనే కొనసాగుతుండగా, అధికారులు దానిపై మాత్రం మౌనం పాటించడం ప్రశ్నార్థకంగా మారింది.

## చట్టం పేదలకేనా? – ప్రజల ప్రశ్నలు

స్థానికులు, బాధిత వ్యాపారులు ఒకే స్వరంతో ప్రశ్నిస్తున్నారు ట్రాఫిక్కు ఇబ్బంది అన్న కారణం నిజమైతే, అందరిపై ఒకే విధంగా చర్యలు ఎందుకు లేవు.? అధికార పార్టీలకు చెందిన ఆక్రమణలు చట్టబద్ధమా? పేదలపైనే ఎందుకు కఠిన చర్యలు? ప్రత్యామ్నాయాలు లేకుండా చర్యలు - మానవతా కోణం ఎక్కడ? చిరుగాయపారులను తొలగించే ముందు వారికి ప్రత్యామ్నాయ మార్కెట్ స్థలం లేదా వ్యాపారం చేసుకునే ప్రదేశం చూపించడం మున్సిపాలిటీ బాధ్యతగా భావించబడుతోంది. కానీ అలాంటి చర్యలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది.

## రాజకీయ రంగు పులుముకున్న అమలు?

ఈ ఘటన రాజకీయ రంగు పులుముకున్నట్లు కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎవరు బలహీనులు వారిపై చర్యలు, ఎవరు ప్రభావశీలులు వారిపై మౌనం అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల జోక్యం అవసరం ఈ అంశంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర సర్వే నిర్వహించాలి

## అక్రమాలపై ఒకే విధమైన చర్యలు తీసుకోవాలి

పేద వ్యాపారులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలి. అనే డిమాండ్లు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ ఘటన ఒక చిన్న స్థానిక సమస్యగా కనిపించినా, ఇది చట్టం అమలు లో సమానత్వం ఉందా? అనే పెద్ద ప్రశ్నను లేవనెత్తుతోంది. పేదల కడుపుపై కాలు వేసి, ప్రభావశీలులపై మౌనం పాటించే విధానం కొనసాగితే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది.










### కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో

# అక్రమ నిర్మాణాల రచ్చ

**ఇబ్రహీంపట్నం, మే 03 (మనం న్యూస్):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డుగోలుగా సాగుతున్నా, వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిశ్శబ్దంగా ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వరుసగా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క చర్య కూడా తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అనుమోలు కన్వర్షన్ ఎదురుగా ఉన్న రోడ్డులో మొదటి అంతస్తుకు మాత్రమే అనుమతి తీసుకుని, ఆపై ఎటువంటి అనుమతులు లేకుండా నాలుగు అంతస్తుల వరకు నిర్మాణం కొనసాగించడం బహిరంగంగా జరుగుతోంది. ఇదే తరహాలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎదురుగా మరో భవన యజమాని మొదటి అంతస్తుకు మాత్రమే పర్మిషన్ తీసుకుని, ఐదు అంతస్తుల వరకు నిర్మాణం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇవి ఒక్కటే కాదు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి అక్రమ నిర్మాణాలు మరెన్నో చోట్ల జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వాటిపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**పర్మిషన్ ఒక్క అంతస్తుకే నిర్మాణం ఐదు అంతస్తులు అయినా అధికారులు మౌనం ఎందుకు?**

అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. వరుస కథనాలు వచ్చినా, ప్రజలు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం వెనుక భారీ స్థాయిలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ భవనాలు భవిష్యత్తులో ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన నిర్మాణ ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన భవనాలు కూలిపోవడం, అగ్నిప్రమాదాల సమయంలో బయటపడే మార్గాలు లేకపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఇలాంటి నిర్మాణం జరుగుతుండటం కూడా అధికార వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రాంతం ఎదురుగానే చట్ట విరుద్ధ కార్యకలాపాలు కొనసాగుతుండటం ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచుతోంది.

**ప్రజల ఆగ్రహం గరిష్టానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నిర్మించిన అంతస్తులను కూల్చివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణాలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, టౌన్ ప్లానింగ్ విభాగంలో పారదర్శకత తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారుల మౌనం వెనుక ఏముంది..?**

వరుస కథనాలైనా చర్యలు లేవు ఒక్క అంతస్తు అనుమతితో ఐదు అంతస్తుల నిర్మాణం!

వరుస కథనాలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

పర్మిషన్ ఒక్క అంతస్తుకే ఉంటే ఐదు అంతస్తులు ఎలా నిర్మిస్తున్నారు?

టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు?

అక్రమ నిర్మాణాల వెనుక ఎవరి అండ ఉంది?

## బైక్ మెకానిక్ ల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**ఉయ్యూరు మే 3 (మనం న్యూస్):**బైక్ మెకానిక్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బైక్ మెకానిక్ ఉయ్యూరు మండల అధ్యక్షుడు ఎండి బాషా అన్నారు. ఆదివారం సిఐటియు శ్రామిక భవనములో బైక్ మెకానిక్ ల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను గుర్తించి వారి సంక్షేమ కోసం పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మెకానిక్ కార్మికులకుమొత్తం 50 మందికి పోస్టల్ ఇన్సూరెన్స్ కట్టించి వారికి కారడ్స్ పంపిణీ చేయడం జరిగింది.ఒకపక్క భవనాలకు అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వాలు మెకానిక్ సోదరులకు సహాయం చేయాలని బ్యాంకుల ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఉయ్యూరు పట్నంలో కార్మికులకి అవసరమైన ఆటోనగర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కార్మిక చట్టాలను హక్కులను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిగా టి నాగరాజు కోశాధికారిగా ఏ ఇబ్రహీం గౌరవ అధ్యక్షులుగా ఎం జగన్నాథరావు ఉపాధ్యక్షులు ఏ మురళీకృష్ణ జిల్లా నాయకులు ప్రచార కార్యదర్శి విజయ్ ఆర్గనైజర్ ఎస్ కె మురళి మెకానిక్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, మే 03, (మనం న్యూస్):** ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాజిక సేవ చేసే అవకాశం దేవుడు కల్పించినందుకు ఆనందంగా ఉందన్నారు.ఈ కేంద్రంలో చల్లటి మంచినీరు, మజ్జిగ అందిస్తూ వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే, ఎండల తీవ్రత మరింత పెరుగుతున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అవసరమైన ప్రాంతాల్లో ఇలాంటి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, పెద్దలు అబ్రహం, డేవిడ్ రాజు, సత్యసాగర్, హరీష్, సభ్యులు ఝాన్సీ, శ్రావణి, ప్రియదర్శిని, ప్రియాంక, నాగరాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.




## వివాదాలకు దూరంగా ఉంటామని ప్రమాణం

**ఇబ్రహీంపట్నం, మే 03 (మనం న్యూస్):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో వివాదాస్పద చర్యల్లో పాల్గొని, ఎదుటివారికి ఇబ్బందులు కలిగించిన వ్యక్తులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. వివిధ కేసుల నేపథ్యంలో సమస్యాత్మకంగా వ్యవహరించిన వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలింగ్కు హాజరైన వారందరూ ఇకపై ఎటువంటి గొడవలు, వివాదాలకు దూరంగా ఉంటామని, శాంతియుతంగా జీవిస్తామని ప్రమాణం చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని, సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కారం పొందాలని సూచించారు.



# పట్టుబడిన రేషన్ బియ్యం మాఫియా



వీరులపాడు మే 3, మనం న్యూస్‌: వీరులపాడు మండలంలో గల శనివారం రోజున జుజ్జూరు గ్రామం నుండి రంగాపురం గ్రామానికి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని AP39 UT 7194 నెంబర్ గల ఆటో ను గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామస్థుల కథనం ప్రకారం, ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా వారు గుర్తించి నిలిపివేశారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన గ్రామస్థులపై సంబంధిత రేషన్ డీలర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, రెవెన్యూ శాఖ అధికారులు మరియు కొంతమంది గ్రామ నాయకుల అండదండలు తనకు ఉన్నాయని పేర్కొంటూ, గ్రామస్థులను బెదిరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై గ్రామస్థులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు అందాల్సిన నిత్యావసర సరుకులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి, సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



- మీకోసం నిర్వహిస్తాం
- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం,మే 03,(మనం న్యూస్‌): ఈ నెల 4వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం -

-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# మోడీ మేడే కానుక గ్యాస్ ధర పెంపు



ఉయ్యూరు మే 3 (మనం న్యూస్‌): లక్షలాదిమంది హోటల్ కార్మికులు చిన్న వ్యాపారస్తుల కడుపు కొడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మేడే కానుకగా కమర్షియల్ గ్యాస్ ధర పెంచిందని దాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి లో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మూడు పర్యాయాలు కమర్షియల్ గ్యాస్ బండ ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒకేసారి రూ .993 ధర పెంచడం అమానుషమని ఈ చర్య చిన్న చిన్న హోటల్స్ నడుపుకునే పేద వర్గాలకు నష్టాన్ని కలిగించిందని ఆరోపించారు. ట్రంప్ అడుగులకు మడుగులొత్తుతున్న మోడీ భారతదేశానికి తక్కువ ధరతో పెట్రోలియం ఉత్పత్తులను నమ్మే రష్యా వంటి దేశాలను వదిలి దేశానికి భారాన్ని తీసుకొచ్చి పెట్టారని ఫలితంగా గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని రానున్న రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ మోడీ భజన చేస్తున్నాయని రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిగతులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఇదే చర్యలు కొనసాగితే గ్యాస్ ధరలపై పెట్రోలియం ఉత్పత్తులపై దేశవ్యాప్త ఉద్యమం చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె శివ నాగేంద్రం కళ్ళ వెంకటేశ్వరరావు ఆంజనే యులు పంచకర్ల రంగారావు పి పవన్ కుమార్ బూర సుబ్రహ్మణ్యం నారాయణరావు తాడంకి నరేష్ బి రాజేష్ పడాల లక్ష్మణరావు పరుచూరి ధనశ్రీ బి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని రైతుల పోరు

- రిటర్నబుల్ ప్లాట్లలో అక్రమ మట్టి తవ్వకాల అడ్డుకోలు



మంగళగిరి, మే 03, మనం న్యూస్ : రాజధాని అమరావతి పరిధిలోని నవులూరు గ్రామంలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాజధాని నిర్మాణం కోసం తాము త్యాగం చేసిన భూములకు బదులుగా ప్రభుత్వం కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతుండటాన్ని నిరసిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.తమకు కేటాయించిన ప్లాట్లలో కొందరు వ్యక్తులు ప్రొక్లెన్లతో యథేచ్ఛగా మట్టిని తవ్వి తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో రైతులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలు సాగుతున్నాయని ఆరోపిస్తూ రైతులు స్వచ్ఛందంగా రంగంలోకి దిగారు. పోలీసులకు గానీ, రెవెన్యూ అధికారులకు గానీ సమాచారం ఇవ్వకుండానే రైతులు స్వయంగా ఘటనా స్థలికి చేరుకుని ప్రొక్లెన్ల ముందు నిలబడి పనులను అడ్డుకున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ పనులను నిలిపివేయించారు. 'రాజధాని కోసం మా భూములు ఇచ్చాం, దానికి ప్రతిఫలంగా ఇచ్చిన ప్లాట్లను కూడా మేమే కాపాడుకోవాల్సి రావడం దురదృష్టకరం. ఇక్కడ మట్టిని తవ్వేస్తే రేపు మాకు ప్లాట్ల స్థానంలో కేవలం గోతులు మాత్రమే మిగులుతాయి, మా ఆస్తులను కాపాడుకోలేమా?' అని రైతులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన సాగుతున్న సమయంలో అటు రెవెన్యూ అధికారులు కానీ, ఇటు పోలీసులు కానీ ఘటనా స్థలానికి చేరుకోకపోవడం గమనార్హం. మా గోడు ఎవరూ వినకపోయినా మా భూములను కాపాడుకోవడానికి మేమే పోరాడుతామని, సమస్య పరిష్కారమయ్యే వరకు, మట్టి తవ్వకాలు పూర్తిగా ఆగే వరకు ప్లాట్ల వద్దే కాపలా ఉంటామని రైతులు తెగేసి చెప్పారు. ఈ ఘటనతో నవులూరు పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు ఉత్కంఠ నెలకొంది.

# రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

విజయవాడ సెంట్రల్ మే 0 3 (మనం న్యూస్‌): రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగకుండా ఉంటే చర్యలు తప్పవని సత్యనారాయణపురం సిఐ శ్రీ లక్ష్మీ నారాయణ హెచ్చరించారు.రౌడీ షీటర్లకు ఆదివారం తన కార్యాలయం వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు..చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు.బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.సమాజంలో మంచి నడవడికతో జీవించాలని ఈ సందర్భంగా వాళ్లకి సి ఐ శ్రీ లక్ష్మీనారాయణ సూచించారు..



# ఏఐవైఎఫ్ 67వ వ్యవస్థాపక దినోత్సవం



విజయవాడ సెంట్రల్, మే 0 3 (మనంన్యూస్‌): యువత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం అఖిల భారత యువజన సమాఖ్య విద్య, వైద్యం, శాస్త్రీయ సామాజికవాద లక్ష్యాల సాధన కోసం 1959 మే 3న ఢిల్లీలో స్థాపించబడిన అఖిల భారత యువజన సమాఖ్య దేశవ్యాప్తంగా యువత హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ యువజన సంస్థగా కొనసాగుతోంది, అంతర్జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య యువజనుల ప్రపంచ సమాఖ్యకు అనుబంధంగా, ఆ సంస్థ సాధారణ మండలిలో సభ్యత్వం కలిగి ఉంది. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య దినోత్సవాన్ని విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నగర అధ్యక్షుడు భార్గవ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎం యుగంధర్ పాల్గొన్నగా, జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం యుగంధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో యువత పోషించిన పాత్రను గుర్తు చేస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ థాపర్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగస్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు. ప్రస్తుతం దేశం మరియు రాష్ట్రంలో యువత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిన ప్రభుత్వంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు ప్రైవేటీకరణ, ఒప్పంద ఉద్యోగాలపై ఆధారపడుతూ యువత భవిష్యత్తును అస్థిరతలోకి నెట్టుతున్నాయని అన్నారు. యువతకు గౌరవప్రదమైన ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగ భృతి అమలు చేయడం, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని డిమాండ్ చేస్తూ, ఈ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వల రాజు మాట్లాడగా నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ అధ్యక్ష వహించగా నగర్ కార్యదర్శి లంకా గోవిందరాజులు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఐ ఆంజనేయులు, కళ్ల శ్రీను, పంచదారల విజయ్, ఎస్కే షాదిక్, స్టాలిన్, పార్టీ నాయకులు పడాల కనకారావు, శివ, కె విజయ్ తదితరులు పాల్గొన్నారు

# నాడు సమస్యలు నేడు పరిష్కారాలు యువ నాయకుడు బొండా సిద్ధార్థ




విజయవాడ సెంట్రల్ మే 0 3( మనం న్యూస్):నిర్లక్ష్యానికి ముగింపు అభివృద్ధికి నాంది, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం ఎదుర్కొన్న కాలనీకి కొత్త రూపు,,50 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పన రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు ప్రజల అభిప్రాయం అభివృద్ధికి ప్రశంసలు ప్రజల కోసం నిరంతరం సేవలో బొండా కుటుంబం అందుకే బొండా ఉమ కాలనీగా నామకరణం సెంట్రల్ లో 28వ డివిజన్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోక, కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పూనూరు సుబ్బరామిరెడ్డి నగర్ ప్రాంతాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే సమగ్రంగా అభివృద్ధి.గతంలో ఎన్నో సంవత్సరాలుగా నరకయాతన అనుభవించిన ఈ కాలనీ ప్రజలు, సెంట్రల్ నియోజకవర్గాన్ని 2015 నుండి 2019 వరకు అభివృద్ధి చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించిన తరువాత, తమ సమస్యలను తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , స్థానిక కార్పొరేటర్ వీరమాచినేని లలితా కిషోర్ తో సమన్వయం చేసుకొని రూ.50 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు, సందులలో మార్బుల్ టైల్స్, వీధి దీపాలు, తాగునీటి సరఫరా మరియు సమగ్ర డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయించారు.అంతేకాకుండా, 2025 డిసెంబర్ నాటికి అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన నివాస వసతులను కల్పించి కాలనీ ప్రజలకు అందజేయడం జరిగింది. దీంతో ఆ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ బొండా సిద్ధార్థ నాడు సమస్యలు - నేడు పరిష్కారాలు కార్యక్రమం ద్వారా డివిజన్లో పర్యటించి, అక్కడ జరిగిన అభివృద్ధి పనులను స్వయంగా ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే




ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, ప్రజల అవసరాలను, సమస్యలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని, కానీ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేదల సమస్యలను తమవిగా భావించి పరిష్కరించారని తెలిపారు. ఆయన కృషి వల్లే నేడు తమ కాలనీ అభివృద్ధి చెంది సుఖశాంతులతో జీవిస్తున్నామని అన్నారు.ఈ కృతజ్ఞత భావంతో కాలనీవాసులంతా కలిసి తమ ప్రాంతానికి బొండా ఉమ కాలనీ అని నామకరణం చేసి, స్వయంగా ప్రారంభించడం జరిగింది. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పనిచేసే కుటుంబంగా బొండా కుటుంబం నిలిచిందని, అదే ధోరణిలో బొండా సిద్ధార్థ కూడా ప్రతి డివిజన్లో పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తున్నారని ప్రజలు అభినందించారు. భవిష్యత్తులో బొండా ఉమామహేశ్వరరావు , బొండా సిద్ధార్థ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టంపన



విజయవాడ సెంట్రల్ మే 0 3 (మనం న్యూస్): ఆదివారం కండ్రికలోని శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కొబ్బరికాయ కొట్టి. నవధాన్యాలతో ప్రత్యేక పూజలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా ఈ సందర్భంగా మాట్లాడుతూ- ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మాత్రమే కాకుండా సమాజంలో సానుకూల శక్తిని పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగింది

- పదిలో మార్కులు.. భవిష్యత్తుకు పునాదులు
- విద్యార్థులకు ఏ అవసరమొచ్చిన నేనున్నా..
- పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, మే,3,(మనం ప్రతినిధి): రాష్ట్రంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. మీ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచుతాయని చెప్పడానికి గర్వపడుతున్నాను. రాబోయే రోజుల్లో మీరు ఏ కాలేజీలో చదవాలనుకుంటే అక్కడ తానజ తోడ్పాటు అందిస్తానని మాట ఇస్తున్నాను. ఏ సమయంలోనైనా నా అవసరం వస్తే మా కార్యాలయాన్ని సంప్రదించాలని సూచిస్తున్నాను' అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ విద్యార్థులకు భరోసా కల్పించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 17 పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు 582 మార్కులు, పది మంది విద్యార్థులు 575 మార్కులు సాధించారు. వీరిని ఆదివారం స్థానిక తూర్పు కార్యాలయానికి పిలిపించి ఎమ్మెల్యే నసీర్ వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. రాష్ట్రంలో గత ఏడాది కంటే ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం పెరగడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన విప్లవాత్మక మార్పులే కారణమని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు విద్యా వ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు పాటించటంతోనే ఈ ఫలితాలు సాధ్యమైనవని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.





# ఖత్నాకు సహకారం అభినందనీయం



- గుంటూరు ముస్లిం అసోసియేషన్ సంకల్పం గొప్పది
- ఖత్నా కార్యక్రమానికి హాజరైన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- 300 మందికి ఖత్నా నిర్వహణ
- రూ.50 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, మే,3,(మనం న్యూస్): ఇస్లాంలో పరమ పవిత్రంగా భావించే ఖత్నా కార్యక్రమానికి పూర్తి సహకారం అందించడం అభినందనీయం.. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంజుమన్ ఇస్లామియా పాఠశాలలో నిర్వహించిన సామూహిక ఖత్నా కార్యక్రమానికి హాజరుకావటం అల్లా కృపగా భావిస్తున్నాను. గుంటూరు ముస్లిం యూత్ అసోసియేషన్ వారు గత 18 సంవత్సరాలుగా ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పేద ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణ ఖర్చులు, భోజన వసతితోపాటు 15 రోజులపాటు ఉచితంగా మందులు అందించడం గొప్ప విషయం. సుమారు నాలుగు లక్షల రూపాయలకుపైగా ఖర్చు చేస్తూ 300 మంది పిల్లలకు ఖత్నా నిర్వహించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి నా వంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించటం చాలా ఆనందంగా ఉంది.



# మజ్జిగ, తీపి ప్రసాదం పంపిణీ



మైలవరం మే 03 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వాడం గ్రామంలో లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్దుల సంఘం సహకారముతో వెల్వాడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద ఈ రోజు బోళ్ల సుధీర్ రెడ్డి (యు ఎస్ ఏ) జన్మదినోత్సవం సందర్భంగా సుమారు 1000 మంది కి పైగా తీపి ప్రసాదం మరియు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అలాగే కుంటముక్కల బాలయోగి గురుకులం నందు ఉన్న 100 మంది పైగా విద్యార్థినీలకు కూడా తీపి ప్రసాదం పంచడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో గూడూరు వేణు మాధవ రెడ్డి, బొగ్గుల దినేష్ కుమార్ రెడ్డి, బొగ్గుల గణేష్ కుమార్ రెడ్డి, దావులూరి గణేష్ పాల్గొని మజ్జిగ పంపిణీ మరియు తీపి ప్రసాదం వితరణ గావించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొందరు పూర్వ విద్యార్థులందరూ కలసి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్థానిక సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి, తీపి ప్రసాదం అందించిన బోళ్ల విజయకృష్ణ, సుదీర్ రెడ్డి దంపతులను గూడూరు నాగి రెడ్డి అభినందించారు. . గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించేవారు మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకొన్నారు.

# టిడిపి జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యత లు అప్పగించిన ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుకి లోకేష్ నా ధన్యవాదాలు టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బుద్ధ వెంకన్న



విజయవాడ పశ్చిమ మే 0 3 (మనం న్యూస్): అమరావతి లో అభివృద్ధి పరుగులు పెడుతుంది.ఇది చూసి ఓర్వలేక వైసిపి నేతలు విషం కక్కుతున్నారు.అమరావతి కేవలం రాజధాని కాదు.మన రాష్ట్ర సంపదని. బుద్ధ వెంకన్న అన్నారు.గత ఐదేళ్లు పాలనలో జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారు.ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజలను మోసం చేశారు.అందుకే మీకు 11సీట్లు ఇచ్చి.కూటమికి పట్టం కట్టారుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన పై నమ్మకం తో పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి.కియా, అమర్ రాజా వంటి పరిశ్రమలు ను రాష్ట్రం నుంచి వెళ్లేలా చేశారుఒక్క పరిశ్రమ కూడా మీరు తీసుకు రాలేదు ఇప్పుడు చంద్రబాబు సారథ్యంలో అనేక పరిశ్రమలు ఏపికి వచ్చాయి.అవన్నీ జగన్ హయాంలో చేసుకున్న ఒప్పందాలు అని వైసిపి నాయకులు చెబుతున్నారు.ఏమాత్రం సిగ్గు లేకుండా రాజకీయ అవసరాల కోసం ప్రకటనలు చేస్తున్నారు.పరిశ్రమ లు పెట్టిన వారే చంద్రబాబు కారణంగా వచ్చామని చెబుతున్నారు.జగన్ తో సహా అతని వైసిపి వారు అబద్దాలు చెబుతున్నారు.విజయసాయిరెడ్డి కి అన్ని పార్టీల్లో డోర్లు క్లోజ్ చేశారు.అతని మతి భ్రమించి చంద్రబాబు చావు గురించి విజయసాయి రెడ్డి వాగాడు.ఇంకోసారి ఇలా మాట్లాడితే నీకు దేహశుద్ధి ఖాయం.నీకు ఇదే చివరి హెచ్చరిక.గుర్తు పెట్టుకో విజయసాయి రెడ్డీ.మా అధినేత వ్యక్తిగత దూషణలు వద్దన్నారని సంస్కారంతో మాట్లాడుతున్నాం విజయసాయి రెడ్డి డిజిటల్ మీడియా ప్రారంభించిన రోజే. నేను కూడా డిజిటల్ మీడియా ఏర్పాటు చేస్తున్నా విజయసాయి రెడ్డి ని ఏ పార్టీ వారు చేర్చుకునేందుకు సిద్దంగా లేరు.ఇప్పుడు కొత్త పార్టీ అని చెబుతున్న విజయసాయి రెడ్డి తన సొంత పార్టీ తరఫున సర్పంచ్ గా గెలిచినా నేను రాజకీయాలు వదిలేస్తా.చంద్రబాబు రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఈ వయసు లో ఎంతో కష్ట పడుతున్నారు.గూగుల్ డేటా సెంటర్ తెచ్చిందే చంద్రబాబు, లోకేష్ బాబు కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న ఖ్యాతి చూసి కుళ్లుకుని చస్తున్నారు.అందుకే సజ్జల, జోగి, విడుదల రజనీ, ఇతర నేతలతో వాగిస్తున్నారు మీరు ఐదేళ్లు అన్ని విధాలా రాష్ట్రాన్ని నాశనం చేసి కూడా ఇంకా గొప్ప లు చెప్పుకోవడం వైసిపి కే చెల్లింది.చంద్రబాబు, అమరావతి పై విషం చిమ్మితే మీ సంగతి చూస్తాం అమరావతి అనేది ఈ రాష్ట్రానికి ఆస్తి అనేది ఇప్పుడు అయినా గుర్తు పెట్టుకోండి ఇప్పటికేనా తీరు మార్చుకుని కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి కి సహకారం అందించాలి.లేదంటే.ఈసారి 11 సీట్ల నుంచి ఒక్క సీటుకే మిమ్మలను ప్రజలు పరిమితం చేయడం ఖాయం

# లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో మాక్ టెస్ట్ ఫర్ ఏ పి ఈ.ఏ.పి.సెట్ ఆస్పిరంట్స్ (ఎమ్.టి.ఈ.ఏ -2026) విజయవంతం



## ప్రతిభ చూపిన 22 మంది విద్యార్థులకు 2లక్షల రూపాయల నగదు బహుమతుల అందజేత

మైలవరం మే 03 మనం న్యూస్: స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో మాక్ టెస్ట్ ఫర్ ఏ పి ఈ.ఏ.పి.సెట్ ఆస్పిరంట్స్ (ఎమ్.టి.ఈ.ఏ -2026) జరిగింది. విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించబోయే ఏ.పి.ఈ.ఏ.పి. సెట్ ప్రవేశ పరీక్ష ఎలా వ్రాయాలో, ఎంతవరకు సన్నద్ధత పొందారో తెలుసుకొనుటకు ఈ మాక్ టెస్ట్ ఉపయోగపడుతుందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాక్ టెస్ట్ కన్వీనర్ బి. రమేష్ రెడ్డి మరియు డి. వీరయ్య తెలియజేసారు. విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కే. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరకాల సర్టిఫికేషన్స్ అంటే ఎన్ బి ఏ, నాక్, ఎన్ ఐ ఆర్ ఎఫ్ ఉండి మంచి కళాశాల వాతావరణం, మౌలిక సదుపాయాలు అన్ని ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందాలని అందుకు ఈ మాక్ టెస్ట్ లో దొర్లిన తప్పులను సరిదిద్దుకొని ఏ పి ఈ.ఏ.పి.సెట్ లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్లేస్ మెంట్స్ తో పాటు ప్రతి ఇంజనీరింగ్ విభాగం లో మంచి బోధనా సిబ్బంది ఉంది లేనిది చూసుకొని మంచి కళాశాల ఎన్నుకొని ప్రవేశం పొందాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. మొత్తం 1000మంది కి పైగా వివిధ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 22 మంది విద్యార్థిని విద్యార్థులకు 2 లక్షల రూపాయల నగదు బహుమతులను కళాశాల ప్రెసిడెంట్ జి. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె. అప్పారావు అందజేశారు. మొదటి బహుమతి 30 వేల రూపాయల నగదు బహుమతి ని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల నందిగామ విద్యార్థి వేములపల్లి హేమంత్ సాయి, రెండో బహుమతి 20వేల రూపాయల నగదు బహుమతి ని గుడిపర్తి చైతన్య, చైతన్య ఏసీ క్యాంపస్ నందిగామ విద్యార్థులు అందుకొన్నారు. మరో పది మంది 10వేల రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. 10 కళాశాలలకు ఉత్తమ ప్రతిభ చూపిన ఒక్కో విద్యార్థి కి 5వేల చొప్పున 50 వేల రూపాయలను అందజేశారు. తిరువూరు, కంచికచర్ల, విస్సన్నపేట, నూజివీడు, హనుమాన్ జంక్షన్, గన్నవరం, విజయవాడ ప్రాంతాల నుండి వివిధ ఇంటర్మీడియట్ కళాశాలల, ఏ పి ఈ.ఏ.పి.సెట్ కు శిక్షణ ఇస్తున్న కోచింగ్ సెంటర్స్ వారు మరియు అకాడమీ ల విద్యార్థులు ఈ మాక్ టెస్ట్ రాయడానికి విచ్చేసారు. కళాశాలల ప్రిన్సిపల్స్ కు మెమెంటోలతో సత్కరించారు. కళాశాల యాజమాన్యం బస్ సౌకర్యంతో పాటు విద్యార్థులకు వారితో పాటు వచ్చిన తల్లిదండ్రులకు భోజనం ఏర్పాట్లు చేశారు. మాక్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించి నందుకు కళాశాల యాజమాన్యం ను విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందిం చారు.



# ప్రశాంతంగా ముగిసిన నీట్-2026 పరీక్ష

**- 98.69 శాతం హాజరు నమోదు**

**- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,మే,3,(మనం న్యూస్): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ద్వారా నిర్వహించిన జాతీయస్థాయి వైద్య విద్య ప్రవేశ పరీక్ష నీట్ (యూజీ)-2026 ఆదివారం ఎన్టీఆర్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో 32 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా మొత్తం 11,496 మంది అభ్యర్థులకుగాను 11,345 మంది (98.69 శాతం) హాజరైనట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ పరీక్ష ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడంతోపాటు కొండపల్లిలోని జెడ్పీ బాలికల పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు పరీక్ష జరిగిందని.. అభ్యర్థుల ధ్రువీకరణ, బయోమెట్రిక్ హాజరు, భద్రత.. ఇలా ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకున్నామని, ఏర్పాట్ల విషయంలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూశామన్నారు. వేసవి నేపథ్యంలో ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తాగునీటితో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష విజయవంతానికి కృషిచేసిన నీట్ కోఆర్డినేటర్లు, అబ్జర్వర్లు, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లతో పాటు రెవెన్యూ, మునిసిపల్, విద్యుత్, ప్రజా రవాణా తదితర సమన్వయ శాఖల అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.






# రాష్ట్రాన్ని విద్యా రంగంలో నూతన చరిత్ర వైపు నడిపిస్తున్న మంత్రి నారా లోకేష్




**ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ**

విజయవాడ,మే,3,(మనం న్యూస్)ః మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, ఏపీ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మైనారిటీ విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ సత్కరించారు.ఏపీ 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో అల్వీన్ (స్టేట్ 2వ ర్యాంక్) - 598/600, సనా ఫాతిమా - 585/600, షేక్ ఫైజున్నిసా, షేక్ సానియా బేగం విద్యార్థినులను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యంగా, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 'తాలిం ఏ హునర్' పేరుతో పేద ముస్లిం విద్యార్థుల కోసం నూతన విద్యా పథకాన్ని వక్ఫ్ బోర్డు ద్వారా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద 10వ తరగతి తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించి, 75%కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్మీడియట్తో పాటు జేఈఈ, నీట్ కోచింగ్ అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కి అభినందనలు తెలిపారు.ఇప్పటివరకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మాత్రమే ప్రధాన పత్రికల పతాక శీర్షికల్లో కనిపించేవారని, కానీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా ఉన్నత ర్యాంకులు సాధించి పత్రికల ప్రధాన శీర్షికల్లో చోటు దక్కించుకోవడం రాష్ట్ర చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని విద్యా రంగంలో నూతన చరిత్ర వైపు నడిపిస్తున్న నారా లోకేష్ కృషిని ప్రశంసించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



గొల్లపూడి,మే 03,(మనం న్యూస్)ః విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో గుత్తికొండ వారి పెళ్లిసందడిలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం రాత్రి పాల్గొన్నారు. గొల్లపూడిలోని పద్మావతి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో రాయనపాడు గ్రామ వాస్తవ్యులు గుత్తికొండ ప్రసాదరావు కుమార్తె దివ్యంశు, హర్షశ్రీ ను ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అలపాటి శుభాకాంక్షలు

విజయవాడ,మే,3,(మనం న్యూస్)ః ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేష్ కుమార్ పాత్రికేయులకు, శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం పరిరక్షణలో స్వతంత్ర జర్నలిజం పాత్ర; జర్నలిస్టుల భద్రత అనే రెండు అంశాలు భూమికగా ఈ సంవత్సరం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుతున్నారు. తాము ప్రతి రోజూ వృత్తి రీత్యా చేసే పని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమవుతుందన్న విషయాన్ని



గుర్తుంచుకుని జర్నలిస్టులు వ్యవహరించాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయ దర్శనం పునఃప్రారంభం

- **భక్తులు సద్వినియోగం చేసుకోవాలి**
- **బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



మార్కాపురం జిల్లా,మే 3,(మనం న్యూస్)ః నల్లమల అరణ్య గర్భంలో వెలసిన పవిత్ర ఇష్టకామేశ్వరి అమ్మవారి ఆలయం ప్రాచీన శక్తి పీఠాలలో ఒకటిగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. అరణ్య మార్గంలో ఈ ఆలయాన్ని చేరుకుని అమ్మవారిని దర్శించడం భక్తులకు ఒక అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ మహిమాన్విత క్షేత్రంలో దర్శనం యథావిధిగా పునఃప్రారంభమైందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇటీవల అటవీ సిబ్బంది మరియు వాహనాల డ్రైవర్ల మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆలయ సందర్శనకు తాత్కాలిక విరామం ఏర్పడిన విషయం తెలిసిందేనని అన్నారు. ఈ పరిణామంతో భక్తులు దర్శనం కోసం ఇబ్బందులు పడుతున్నారని, అయితే మార్కాపురం జిల్లా అటవీశాఖ చొరవతో సమస్యకు పరిష్కారం లభించడంతో శ్రీశైలం ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనం తిరిగి ప్రారంభమైందని ఏలూరి వెల్లడించారు. ఇకపై భక్తులు ఎటువంటి అంతరాయం లేకుండా యథావిధిగా అమ్మవారి దర్శనం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి కృపను పొందేందుకు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇష్టకామేశ్వరి అమ్మవారు భక్తుల మనసులోని కోరికలను ఆలకించి, వారికి ఆశీస్సులు ప్రసాదించే దైవంగా విరాజిల్లుతుందని అన్నారు. అందువల్ల భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ఆధ్యాత్మిక శాంతి, మనశ్శాంతి పొందగలరని తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించడానికి వచ్చే భక్తులు అటవీశాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడాలని కూడా కోరారు. భక్తులు క్రమశిక్షణతో, భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకుని ఆమె దివ్య ఆశీస్సులు పొందాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు.

# ఉద్యోగంలో దివ్యాంగులు ప్రతిభతో అందరికీ సాటి



- **దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**
- **హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు**
- **ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్**

విజయవాడ తూర్పు మే 03 (మనం న్యూస్) ః దివ్యాంగులు ఉద్యోగ విధుల్లో ఎవరికీ తీసిపోరని, వారికి ఉన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించి, సరైన అవకాశాలు కల్పిస్తే మరింత ప్రతిభ కనబరుస్తారని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గాంధీనగర్, ఏపీ ఎన్జీవో హోమ్లో ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీహెచ్హెచ్ఈఏ), అమరావతి నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 17 మంది సభ్యులతో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కార్యవర్గ సభ్యులకు విద్యాసాగర్ అభినందనలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీజీవో ఎప్పుడూ కృషిచేస్తోందని పేర్కొన్నారు. వారి హక్కుల సాధనపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందన్నారు. కార్యాలయాల్లో సౌకర్యాలు, కమ్యూనికేషన్ సదుపాయాలు మెరుగుపరిస్తే వారి పనితీరు మరింత మెరుగవుతుందని చెప్పారు. ప్రభుత్వం కూడా దివ్యాంగ ఉద్యోగుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి, ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.రంజీత్ కుమార్ నాయుడు ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల పరిశీలకులు ఎల్.రజనీష్బాబు, సహాయ ఎన్నికల అధికారి అశోక్బాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా వి. కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎ. వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎ. కన్నా, మరియు కోశాధికారిగా ఎస్కే. ఇమామ్ ఖాసిం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా సి.హెచ్. రవి కుమార్, పి.హెచ్. శ్రీరాములు, ఎం. రవి దుర్గాప్రసాద్, కె. సత్యనారాయణ; కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం. శివ నాగ సంతోష్; జాయింట్ కార్యదర్శులుగా ఆర్. శ్రీనివాసరావు, పి.లక్ష్మి, ఎం. విజయ ప్రసాద్, డి. సతీష్; మరియు కార్యదర్శులుగా టి.టి. దుర్గాప్రసాద్, వి. దేవ రాజులు, జి. శ్రీనివాసరావు, ఎస్. కిషోర్ మొత్తం 17 మంది సభ్యులు రాబోయే 3 సంవత్సరాల పాటు పదవుల్లో కొనసాగుతారు. ఆంధ్రప్రదేశ్ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ కార్యవర్గం నిరంతరం కృషి చెయ్యాలని ఎన్నికల అధికారి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# నేడు ఎ.కొండూరు, తిరువూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం, విస్సన్నపేటలో ప్రత్యేక గ్రీవెన్స్

- స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మే,3,(మనం న్యూస్)**: ఈ నెల 4వ తేదీ సోమవారం ఎ.కొండూరు తిరువూరు, రెడ్డిగూడెం, గంపలగూడెం, విస్సన్నపేట మండల కేంద్రాల్లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఎ.కొండూరు కి సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో, మిగిలిన నాలుగు మండలాలకు సంబంధించి ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రత్యక్షంగా, వర్చువల్ గా పాల్గొంటారన్నారు. జిల్లాస్థాయి అధికారులు ఎ.కొండూరు నుంచి మిగిలిన మండలాల్లో జరిగే కార్యక్రమాన్ని సమన్వయం చేసుకుంటారని వివరించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా విజయవాడలోని జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేం దుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి ఆర్జీల పరిస్థితి తెలుసుకోవచ్చు




**గుంటూరు, మే 3 ,(మనం న్యూస్)**: పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన ఆర్జీల పరిస్థితి తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు తమ దరఖాస్తులను పి.జి.ఆర్.ఎస్ తో పాటు 'మీకోసం' వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోను సమర్పించవచ్చని తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ తో పాటు నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



- కమిషనర్ మయూర్ అశోక్

నగర పాలకసంస్థ, గుంటూరు,మే,3,మనం న్యూస్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..కమిషనర్ కె.మయూర్ అశోక్ ఈ నెల 4 వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# వడివడిగా జలధార.. ఒడిసిపట్టు జీవధార

- జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న పనులు
- మంజూరైన 197 పనుల్లో 88 పనులు ప్రారంభం
- త్వరలో మరికొన్ని పనులకు శ్రీకారం
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నిరంతర పర్యవేక్షణలో కార్యక్రమం అమలు
- శాస్త్రీయ దృక్పథంతో పదేళ్ల డేటా ఆధారంగా కార్యాచరణ



**(విజయవాడ, మనం బ్యూరో)**: నీటి భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జలధార-జలహారతి కార్యక్రమం కింద ఎన్టీఆర్ జిల్లాలో పనులు వడివడిగా ముందుకెళ్తున్నాయి. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల ప్రత్యేక కార్యాచరణతో టీమ్ ఎన్టీఆర్ విజయవంతంగా కార్యక్రమాన్ని నడిపిస్తోంది. ప్రధానంగా ఫీడర్ ఛానళ్లు, చెరువుల్లో పూడికతీత వంటి పనులు చకచకా సాగుతున్నాయి. ఇప్పటివరకు 197 పనులు మంజూరుకాగా ఇప్పటికే 88 పనులు ప్రారంభమై పురోగతి దశలో ఉన్నాయి. కలెక్టర్ లక్ష్మీశ ఈ పనుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ కార్యక్రమం విజయవంతానికి దిశానిర్దేశం చేస్తున్నారు. స్లూయిస్ మరమ్మతులు, ఫీడర్ ఛానళ్ల అభివృద్ధి వంటివాటిపైనా దృష్టిసారిస్తున్నారు. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసేందుకు రీచార్జ్ పిట్స్, పర్కొలేషన్ ట్యాంకుల నిర్మాణం, పాత జలవనరుల పునరుద్ధరణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. పల్లె సీమలకు జీవనాడులైన చెరువులు వట్టిపోకుండా జీవకళతో కలకాలం నిలిచేలా చర్యలు తీసుకుంటున్నారు.

## గ్రామీణ జీవనంతో ముడిపడిన చెరువులు:

గ్రామీణ జీవన విధానంలో చెరువులు ఎంతో కీలక స్థానం కలిగి ఉన్నాయి. వర్షాకాలంలో నిల్వ అయ్యే నీటిని రైతులు సాగునీటిగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుంది. ఈ చెరువులు కేవలం పంటలకే కాకుండా పశువులకు తాగు నీటిని అందించడంలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి. చెరువుల్లో నిల్వ అయ్యే నీరు భూమిలోకి జొరబడి భూగర్భ జలాల స్థాయిని పెంచుతుంది. దీంతో బోర్లు, బావులు ఎండిపోకుండా ఉండటానికి సహాయపడుతుంది. అదేవిధంగా చెరువులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కూడా కీలకంగా పనిచేస్తాయి. పక్షులు, చేపలు, వివిధ రకాల జీవులు ఈ నీటి వనరులపై ఆధారపడి జీవిస్తాయి. ఈ నేపథ్యంలో చెరువుల అభివృద్ధికి సంబంధించిన పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోంది. జిల్లాలోని 439 చెరువులు ఎప్పుడూ నీటిసిరితో తొణికిసలాడేలా చర్యలు తీసుకుంటున్నారు.

## విస్తృత ప్రజాభాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం: కలెక్టర్ లక్ష్మీశ

విస్తృత ప్రజా ప్రయోజనాలతో ముడిపడియున్న ఏ కార్యక్రమమైనా ప్రజా భాగస్వామ్యంతో విజయం సాధిస్తుందని.. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, సాగు నీటి సంఘాలు.. ఇలా ప్రతిఒక్కరి భాగస్వామ్యంతో జలధార-జలహారతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. శాస్త్రీయ దృక్పథంతో పదేళ్ల డేటా ఆధారంగా చెరువులు-కాలువల పునరుద్ధరణ, చెరువుల అనుసంధానం, నీటి సంరక్షణ విధానాలు, పచ్చదనం పెంపొందించడం, గ్రామ నీటి బడ్జెట్ లక్ష్యాలతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. జలధార కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు సుస్థిర నీటి వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల్లో అత్యుత్తమ ఫలితాలు

- అధ్యాపకుల కృషి అభినందనీయం
- జిల్లా కలెక్టర్ బాలాజీ



మచిలీపట్నం, మే 3(మనం న్యూస్): జిల్లాలో 10 వ (ఎస్ ఎస్ సి) తరగతిలో అనుత్తీర్ణులైన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉన్నతాధికారులకు తెలిపారు. శనివారం సాయంత్రం రాష్ట్ర పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి మాట్లాడుతూ జిల్లాలో 21,053 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 18,540 మంది ఉత్తీర్ణులయ్యారని, 2513 మంది అనుతిర్ణులయ్యారన్నారు. అనుత్తీర్ణులైన విద్యార్థులు బడి మానేయకుండా వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఆ విద్యార్థులకు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, ఉపవిద్యాధి కారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నా మన్నారు. అలాగే ప్రస్తుతం పదవ తరగతిలోకి ప్రవేశించిన విద్యార్థుల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేకించి బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నామని , వారి విద్యా ప్రమాణాలను పెంపొందిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో గత సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో చేరే విధంగా(ఎన్రోల్మెంట్ ) కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలోనీ పిల్లల తల్లిదండ్రులకు సాధ్యమైనంతవరకు ప్రవేట్ పాఠశాలల్లో ఉన్న వసతులు ఉపాధ్యాయుల విద్యా ప్రమాణాలు తెలియజేసి చైతన్యపరిచి వారి పిల్లలు ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో చేర్చే ప్రయత్నం చేస్తామన్నారు. ముఖ్యంగా దుర్బల పరిస్థితిలో ఉన్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అన్ని విధాల చొరవ తీసుకుంటామన్నారు. ప్రభుత్వ మునిసిపల్ పాఠశాలల్లో పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన మొదటి ముగ్గురిని షైనింగ్ స్టార్స్ లో భాగంగా అభినందించే కార్యక్రమం చేపడతామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాధికారి యు వి సుబ్బారావు పాల్గొన్నారు.

# విద్యలో విప్లవాత్మక మార్పులు...ప్రభుత్వ పాఠశాలలకు నూతన ఊపిరి

- లోకేష్ కృషితో ప్రభుత్వ స్కూల్స్ రిజల్ట్స్లో గణనీయమైన మెరుగుదల
- టీడీపి యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్

విజయవాడ తూర్పు మే 0 3 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్లో విద్యా రంగంలో సంచలనాత్మక మార్పులు చోటుచేసుకుంటు న్నాయని, ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రతిష్టను సాధిస్తున్నాయని టీడీపీ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన సంస్కరణల వల్ల ప్రభుత్వ స్కూల్స్ రిజలట్స్ గణనీయంగా మెరుగుపడ్డాయని అన్నారు. పేద విద్యార్థులు కూడా ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటుతూ గుర్తింపు పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా లోకేష్ తీసుకున్న చర్యలు ఫలితాలు ఇస్తున్నాయని, ముఖ్యంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా విద్యార్థులలో పోటీ భావన పెరిగి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు.మౌలిక వసతులు, డిజిటల్ బోధన, సాంకేతిక వనరులు-అల్ ఇన్ వన్ విధంగా అభివృద్ధి చేయడం వల్ల ప్రభుత్వ బడులు కొత్త రూపు సంతరించుకున్నాయని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత బలోపేతం చేసి, పోషకాహారంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల బదిలీలలో పారదర్శకత తీసుకురావడం, సీనియారిటీ -మెరిట్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా గురువుల నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. అలాగే యాప్ల భారం తగ్గించి, బోధనపై పూర్తి దృష్టి పెట్టేలా అనుకూల వాతావరణం కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలు భవిష్యత్ భారతానికి బలమైన పునాదిగా మారుతున్నాయని గద్దె క్రాంతి కుమార్ స్పష్టం చేశారు



# ఎర్రబాలెంలో మిన్నంటిన 'శ్రామికోత్సవం' సంబరాలు



మంగళగిరి, మే 03, మనం న్యూస్: చికాగో అమరవీరుల త్యాగఫలంగా వచ్చిన ఎనిమిది గంటల పని దినాన్ని మరియు కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి ప్రతి కార్మికుడు పోరాట క్షేత్రంలోకి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎర్రబాలెంలో నిర్వహించిన ₹'శ్రామికోత్సవం' (ఆట-పాట-మాట)₹ కార్యక్రమం ఆదివారం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. తొలిత సిఐటియు జెండాని లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సభకు సిఐటియు నాయకులు ఎం. రవి అధ్యక్షత వహించారు.సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న బి. లక్ష్మణరావు మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. వాటి స్థానే తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టేలా ఉన్నాయని విమర్శించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ శ్రామికుల రక్తాన్ని పీల్చి సంపదను సృష్టిస్తోందని, కానీ ఆ సంపదలో కార్మికులకు దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పనిచేయడం జరుగుతుందని చెప్పారు. పాలకులు పారిశుద్ధ్య కార్మికుల పై శ్రద్ధచూపి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.బి ముత్యాలరావు మాట్లాడుతూ కార్మికులకు అందించాల్సిన కనీస సౌకర్యాలను ప్రభుత్వ అందించడం లేదని, వర్క్ ఇవ్వవలసిన సౌకర్యాలను వెంటనే ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేసే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు ప్రదర్శించిన కోలాటం, కర్రసాము ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విప్లవ గీతాల ఆలాపనతో ప్రాంగణమంతా శ్రామిక చైతన్యంతో హోరెత్తింది. కార్మిక పోరాటాల నేపథ్యాన్ని ప్రతిబింబించేలా సాగిన ఆట-పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో రాజధాని ప్రాంతానికి చెందిన వివిధ రంగాల కార్మికులు, మహిళలు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

# యువతకు ఉద్యోగాలు కల్పించాలి

గుంటూరు, మే,3,(మనం న్యూస్): అఖిల భారత యువజన సమాఖ్య (అఇగఊ) 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు మల్లయ్య లింగం భవన్లో (అఇగఊ) జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అఇగఊ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. దేశంలో 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడంలో అఇగఊ పాత్రను ఆయన గుర్తు చేశారు. దేశం మోదీ ప్రభుత్వంఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులని వంచించిందని విమర్శించారు,రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని గత ఎన్నికల సమయంలో రాష్టంలో నిరుద్యోగ యువతకు సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం లేదా నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భతి ఇస్తామని హామీలు ఇచ్చిన కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైనదని అన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఒక నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ కాలంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని విమర్శిస్తూ, అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు నేడు ఆ మాటలను విస్మరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు జరిగిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్, ఎన్నికల సభల్లో చంద్రబాబు నాయుడు, అలాగే వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ యువతకు ఇచ్చిన హామీలు నేటి వరకు అమలుకు నోచుకోక పోవడం వారి ఏరు దాటినా తరువాత తెప్ప తగలేసే నిజానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ నిస్ప హతో కొట్టుమిట్టాడుతూ వారి భవిష్యత్ పై భయాందోళనకు గురిఅవుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు మరియు డ్రగ్స్ వినియోగం రోజురోజుకీ పెరుగుతోంది. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ సమస్యను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ (ఉఅఎఔఉ) వంటి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశాం అని చెప్పిన ప్రభుత్వం, ఆ సంస్థ ఎక్కడ పనిచేస్తుంది? ఎలాంటి చర్యలు తీసుకుంది? అనే విషయాల్లో ప్రజలకు స్పష్టత ఇవ్వడం లేదు. రాష్ట్రంలోని ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని, గంజాయి మత్తు పదార్థాలు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.అఇగఊ జిల్లా కార్యదర్శి షేక్ .వలి మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు సుమారు 2 లక్షల 30 వేలకుపైగా ఉన్నాయని అంచనా. అయినప్పటికీ ప్రభుత్వం వాటిని భర్తీ చేయడంలో ఉదాసీనత ప్రదర్శిస్తుందని ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రానున్న ఉగాది నాటికీ పదివేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని, దశలవారీగా మిగిలిన ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగింది. అయితే రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీ పోస్టులు ఉన్న పరిస్థితిలో, సంవత్సరానికి కేవలం 10,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం ప్రభుత్వానికి నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు లక్షలలో ఉంటె కూటమి ప్రభుత్వం మాత్రం రానున్న మూడు సంవత్సరాల్లో కేవలం 30,000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడానికి సిద్ధం అవుతున్నట్లు ఉందని, మన సకల శాఖ మంత్రిగారు ఎన్నికల సమయంలో చెప్పిన ఖాళీల సంఖ్య కు అనుగుణంగా కాకుండా నేడు తక్కువ సంఖ్యలో ఉద్యోగాలు ప్రకటించడం ద్వారా వారి మోసపూరిత వైఖరిని సూచిస్తుందని అన్నారు. మరో పక్క మన విజనరీ ముఖ్యమంత్రి యువతను ఉద్యోగాలు చేసే పరిస్థితి నుండి ఉద్యోగాలు ఇచ్చే పార్టీస్థితికి తీసుకువస్తాను, పారిశ్రామికవేత్తలుగా మారుస్తాను అని గొప్పలు చెప్పుకొనే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలు తీసుకోవచ్చారు ఆ పరిశ్రమల ద్వారా ఎంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారో రాష్ట్రము లోని యువతకు చెప్పే దైర్యం మీకు ఉందా అని ప్రశించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ , ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి యువత, ప్రజాసంఘాలు కలిసి ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఆదిశగా ఉద్యమ కార్యచరణ సిద్ధం చేస్తున్నాము ఈ ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న నిరుద్యోగ యువత అఖిల భారత యువజన సమాఖ్య (అఇగఊ) ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో బాగస్వాములలో కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఇగఊ నగర కార్యదర్శి చల్లా మరియదాసు,అఐఖిఊ జిల్లా కార్యదర్శి ఛయశ్వంత్,బన్నీ అమర్నాథ్,మస్తాన్ రావు,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

